తమ్ముళ్లకే మినీ గోకులాలు



ఈమె పేరు ఆవుల గుర్రమ్మ. కొండాపురం మండలం గొట్టిగొం దాల గ్రామం. ఆమెకు గేదెలు, దూడలు మొత్తం పది ఉన్నాయి. జనవరి నెలలో ప్రభుత్వం మినీ గోకులాల షెడ్లను మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా షెడ్డును నిర్మించుకుని పశువులను సంరక్షించుకుందామని భావించి దరఖాస్తు చేసుకుంది. దీనికోసం కొండాపురా నికి రెండు, మూడుసార్లు తిరిగి అధికారులకు ఆమె గోడును చెప్పుకున్నారు. వారు కూడా మంజూరు చేస్తామన్నారు. అయితే లబ్ధిదారుల జాబితాలో ఆమె పేరు లేదు. అయితే అదే గ్రామంలో ముగ్గురు అధికార నాయకులకు మంజూరైనట్లు ఆమె తెలిపారు.

- అధికార పార్టీ నాయకుల జేబులు నింపేందుకే..
- అర్హులకు మొండిచేయి



కొమ్మి గ్రామంలో పూర్తయిన గోకులం షెడ్డు

కొండాపురం : ఉదయగిరి నియోజకవర్గంలో మినీ గోకులాల మంజూరు తమ్ముళ్లకు పందేరంగా మారింది. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వారి అనుచరుల జేబులు నింపేందుకు ఈ పథకం ఉపయోగపడుతోంది. నిజానికి పాడి సంర క్షణకు తీసుకొచ్చిన పథకం తమ్ముళ్ల ఆదాయ వన రుగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఒక్కో షెడ్డుకు రూ.2.30 లక్షలు

పాడి రైతులు వారి పశువులను ఎండ, వాన నుంచి రక్షణ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మినీ గోకు లాల పథకాన్ని తీసుకొచ్చింది. దీని కింద ఒక్కో షెడ్డుకు రూ.2.30 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేస్తుం ది. ఇందులో ఉపాధి కూలీలకు సంబంధించి రూ.4 వేలు, మిగిలిన మొత్తం మెటీరియల్‌కు ఖర్చు చేయాల్సి ఉంది. ఇందులో రైతుల భాగస్వామ్యం ఉండదు.

నియోజకవర్గంలో..

ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 190 షెడ్లు మంజూరైంది. వీటిని ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించాలని ఆదేశాలు ఉన్నాయి. పాడి రైతులకు 4 నుంచి 10 పశువులు ఉంటే అర్హులుగా గుర్తించి మినీ గోకులాలను మంజూరు చేయాలి. అయితే కింద స్థాయిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, స్థానిక టీడీపీ నాయకుల ఆదేశాల ప్రకారం అధికారులు వీటిని అర్హత లేని వారికి కట్టబెట్టారనే విమర్శలు ఉన్నాయి.

క్షేత్రస్థాయిలో అవినీతి

ఫిబ్రవరి 20వ తేదీ నాటికి మినీ గోకులాల షెడ్లను పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించారు. కానీ ఇక్కడ క్షేత్రస్థాయిలో భారీగా అవినీతి జర గడంతో పూర్తిస్థాయిలో పనులైన దాఖలాలు లేవు. ఎస్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం తో వివిధ దశలో పనులు నిలిచిపోయాయి. వీటిని దక్కించుకున్న వారు ఉపాధి కూలీలతో పనులు చేయించుకుని వారికి కూలి డబ్బులు చెల్లించలేదనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి అధికారులు గ్రామాల్లో విచారించకుండా పశువులు లేని వారికి, టీడీపీ కార్యకర్తలకు మంజూరు చేయడంతో పర్యవే క్షణ కొరవడిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఉదయగిరి నియోజకవర్గంలో..

మండలం	మంజూరైనవి	పూర్తయినవి
కొండాపురం	25	15
కలిగిరి	25	22
వింజమూరు	17	12
సీతారామపురం	29	24
దుత్తలూరు	30	28
ఉదయగిరి	19	13
వరికుంటపాడు	22	14
జలదంకి	23	19



జంగాలపల్లిలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్డు

క్లుప్తంగా

వైభవంగా వెంకటేశ్వరుని కల్యాణం



వరికుంటపాడు : వరికుంటపాడు గ్రామ సమీపం లోని వైకుంఠపురంలో నూతనంగా నిర్మించిన పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి కల్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ సంద ర్భంగా వేద పండితులు స్వామివార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి ఉత్సవమూర్తులను కల్యాణ వేదికకు తీసుకొచ్చారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణ తంతును శా స్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఉర్దూ పాఠశాలలో పరిశీలన



సంగం : సంగంలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఖాజామొహిద్దీన్ మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశా లలో మౌలిక వసతులను పరిశీలించారు. విద్యా ర్థులతో మాట్లాడుతూ సమ్మేటివ్-2 పరీక్షలకు సిద్ధం కావాలని, అందుకు ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని కోరారు. అనంతరం ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం నయీం పాల్గొన్నారు.

29 మందికి ఉద్యోగావకాశాలు



ఉదయగిరి : పట్టణంలోని మేకపాటి రాజమోహ న్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయ్‌మెంట్ కార్యా లయం, సీడాప్ ఆధ్వర్యంలో మంగళవారం జరి గిన జాబ్‌మేళాలో 29 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెం ట్ అధికారి అబ్దుల్ ఖయ్యూమ్ మాట్లాడుతూ మొత్తం 53 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వివిధ కంపెనీల ప్రతినిధులు 29 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.నా రాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ



కావలి : పట్టణంలోని హ్యాపీ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో రంజాన్ పండగను పురస్కరించుకుని స్థానిక నిరుపేద బాదుల్లా కుటుంబానికి రైస్ బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులను మంగళ వారం పంపిణీ చేశారు. బీవీ రత్నమ్మ చారిట్ర బుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎంవీఎస్ ప్రసాద్ వీటిని అందించారు. సంస్థ గౌరవాధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, అధ్యక్షుడు గనిబాషా, ఉపాధ్యక్షుడు విజ య్ దేవరకొండ, సలహాదారులు చెవూరు ప్రభయ్య, నౌషాద్ అలీ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఈఓపీఆర్డీ

సీతారామపురం : గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిస రాల పరిశుభ్రత పాటించాలని ఈఓపీఆర్డీ భార్గవి అన్నారు. మండలంలోని బసినేనిపల్లి, నెమళ్ల దిన్నె గ్రామాల్లో ఆమె మంగళవారం పర్యటించి తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి చెత్తను విడివిడిగా చేసి గ్రీన్ అంబాసిడర్లకు అం దించాలన్నారు. అనంతరం ఐవీఆర్‌ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు పాల్గొన్నారు.

మండల కార్యాలయానికి శంకుస్థాపన నేడు

ఉదయగిరి : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నూతన భవన నిర్మాణానికి బుధ వారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేస్తారని ఎంపీడీఓ అప్పాజీ మంగళవారం తెలిపారు. అనంతరం స్త్రీశక్తి భవనంలో జరిగే మండల సర్వసభ్య సమావేశం లో ఆయన పాల్గొంటారని, మండలస్థాయి అధి కారులు హాజరుకావాలని కోరారు.

గ్రామదేవతకు సద్ది సమర్పణ



ఆత్మకూరు : స్థానిక 22వ వార్డు పేరారెడ్డిపల్లి బీసీకాలనీలో రామాలయం వద్ద ఉన్న గ్రామ దేవతకు ప్రజలు మంగళవారం సద్దిని సమ ర్పించారు. ఏటా శ్రీరామనవమి ముందు ఐదు మంగళవారాలు సద్ది సమర్పణ ఆనవాయి తీగా ఉంది. ఈ క్రమంలో మహిళలు, పిల్లలు సద్దిని ఆలయం వద్దకు తీసుకొచ్చి వేపచెట్టు వద్ద గ్రామ దేవతకు నైవేద్యంగా సమర్పిం చారు. అనంతరం వేపమండలతో చిన్నా పెద్దా ఒకరినొకరు కొట్టుకుంటూ గ్రామ శివారు వరకు వెళ్లి, అక్కడ వాటిని పడేసి తిరిగి రామాలయం వద్దకు చేరుకుని ప్రజలు సుఖ సంతోషాలతో చూడాలని మొక్కుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన



కావలి : స్థానిక శంకు లవారి తోటలోని మూడు అం గన్‌వాడీ కేంద్రాల్లో లింగ వివక్షతపై డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రామ్‌సెంటర్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్ష ఉండరాద న్నారు. అనంతరం రక్తహీనత తగ్గుదలకు సిర ప్పును పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణీ, పద్మావతి పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



జి.చెరువుపల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉదయగిరి : అడవులను సంరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఉదయగిరి రేంజ్ అధికారి బి.కుమార్‌రాజా తెలిపారు. అడవులను నరకడం వల్ల కలిగే నష్టాలపై మండలంలోని జి.చెర్లోపల్లి, జి.చెరువుపల్లి గ్రామాల్లో కళాజాత ద్వారా మంగళవారం నృత్య ప్రదర్శన నిర్వహిం చారు. అడవిలో వన్యప్రాణులను వేటాడటం, ఎర్రచందనం చెట్లను నరికివేయడం, అటవీ సం పదను ధ్వంసం చేయడం ద్వారా పడే జైలుశిక్ష గురించి వివరించారు.

దంత సంరక్షణపై అవగాహన తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు

సీతారామపురం : విద్యార్థులు దంత సంరక్షణపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని దంత వైద్యురాలు అనీస్ సల్మా పేర్కొన్నారు. వరల్డ్ ఓరల్ హెల్త్ డే మాసోత్సవాల్లో భాగంగా స్థానిక పడమటి వీధిలో ఎంపీపీఎస్ పాఠశాలను ఆమె మంగళవారం సందర్శించి విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. దంత సమ స్యలు రాకుండా, పళ్లు పుచ్చిపోకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలతో పాటు హ్యాండ్ వాష్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యా ర్థులకు దంత పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్నవారిని ఉదయగిరి సీహెచ్‌సీకి రెఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి స్వప్నరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ పాలకమండలి ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆర్డీఓ

కావలి : పట్టణంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం మంగ ళవారం జరిగింది. ఉపాధ్యక్షుడిగా డాక్టర్ బెజ వాడ రవికుమార్, చైర్మన్‌గా డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్‌గా కె.హరినారపరెడ్డి, కోశాధికారిగా ఆరిక ట్ల మధుసూదనరావు, సభ్యులుగా గొట్టిపాటి మనోరమ, ఇలింద్ర శ్రీవాణి, డాక్టర్ పి.శ్రీధర్, ఎ.రమేష్‌రెడ్డి, పోషక సభ్యుడిగా మద్దుల నరసిం హారావు, రొటేరియన్‌గా ఓరుగంటి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త జెనిగర్ల మనోహర్, టీమ్ సేవియర్స్ ప్రవీణ్, విపత్తు నిర్వహణ శిక్షకులు బీద లక్ష్మానంద, అబ్దుల్ నయీమ్, బెజవాడ ప్రసన్నకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, రెడ్‌క్రాస్ కావలి శాఖ అధ్య క్షుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలను విస్తృత పరచడానికి నూతన పాలకమండలి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బెజ వాడ రవికుమార్, రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

పొదుపు సంఘాలను పటిష్టం చేయాలి



మాట్లాడుతున్న ఏపీఎం

ఉదయగిరి : గ్రామ సమాఖ్య సంఘాలు, పొదుపు సంఘాలను పటిష్ట పరిచేందుకు నూత నంగా నియమించిన ఎన్యూమరేటర్ల పాత్ర కీల కమని ఏపీఎం మహ్మద్ ఖాజారంతుల్లా అన్నారు. ఉదయగిరి పట్టణంలోని స్త్రీ శక్తి భవనం లో మండల సమాఖ్య ఈసీ సమావేశాన్ని ఆయన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ సమాఖ్యకు ఐదుగురు ఎన్యూమరేటర్లను నియమించామన్నారు. గ్రామాల్లో సంఘాల పనితీరు, రుణాల రికవరీ, మంజూరు తదితరాలు పర్యవేక్షిస్తారన్నారు. రుణాల రికవరీ శాతం 95 శాతం ఉందన్నారు. ఈనెలాఖరు నాటికి నూరు శాతం సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీసీలు అనిల్, రత్నకుమారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొ న్నారు.

31 వరకు సోషల్ ఆడిట్



మాట్లాడుతున్న ఎస్సార్పీ నీలకంఠ

వరికుంటపాడు : మండలంలో 2023 ఏప్రిల్ నుం చి 2024 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు సోషల్ ఆడిట్ ఉంటుందని ఎస్సార్పీ నీలకంఠ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలతో సమన్వయ సమావేశాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామస్థాయిలో జరిగే తనిఖీల్లో ఉపాధి సిబ్బంది సహకరించాలని కోరారు. జరిగిన పను లకు సంబంధించి ప్రతి పైసాకు క్షేత్ర సహాయ కులు బాధ్యులుగా ఉన్నందున తనిఖీ బృందా లకు పనులు చూపించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ వేణుగోపాల్, ఏపీఓ అజుంఖాన్ తది తరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సినిమా షూటింగ్



తనికెళ్ల భరణితో సన్నివేశాలను చిత్రీకరిస్తున్న బృందం

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరి ధిలోని కాశీనాయన ఆశ్రమంలో సినిమా షూటింగ్ మంగళవారం జరిగింది. ప్రముఖ సినీనటుడు తనికెళ్ల భరణి ముఖ్యపాత్రలో కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. 'అసుర సంహారం' అనే టైటిల్‌తో చిత్రం విడుదల కానుందని, జిల్లాలోని పలు ప్రాంతాల్లో సన్ని వేశాలను చిత్రీకరించినట్లు నటుడు తనికెళ్ల భరణి తెలిపారు. కాగా పట్టణ వాసులు అధిక సంఖ్యలో కాశీనాయన ఆశ్రమానికి చేరుకుని షూటింగ్‌ను వీక్షించారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి



వరికుంటపాడు : వేసవిని దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని మం డల వైద్యాధికారిణి ఆయేషా సూచించారు. మండలంలోని డక్కునూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆమె మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుమారు 43 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం వేసవిలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై అవగాహన కల్పించారు. అత్యవసర మై తేనే బయటకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపులో రాయితీ

కావలి : 2024–25 ఆర్థిక సంవత్సరానికి సం బంధించి కావలి పురపాలక సంఘానికి చెల్లిం చాల్సిన ఇంటి, ఖాళీ స్థలం పన్నులను పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావ ణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఈనెల 31లోగా లోగా పన్నులను పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని సూచించారు.

- ఆత్మకూరు : మున్సిపల్ పరిధిలో ఇంటి, కుళాయి పన్నుల బకాయిలను ఏకమొత్తంలో చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తెలిపారు. ఈమేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వడ్డీ రాయితీ అవకాశాన్ని కల్పించిందని, పన్నుల బకాయిలు ఉన్న వారు 31వ తేదీలోపు చెల్లిం చాలని కోరారు.

పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ఆత్మకూరు : మున్సిపల్ పరిధిలోని టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో సరఫరా నిలిచిపోయింది. స్థానికుల వివరాల మేరకు.. సీ–9 బ్లాక్ ప్రాంతంలో ఏర్పాటు చేసి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మం గళవారం రాత్రి పేలింది. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న విద్యుత్ లైన్‌మెన్లు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామసభకు వార్డు సభ్యుల డుమ్మా



సమావేశానికి హాజరైన అధికారులు

కొండాపురం : మండలంలోని సత్యవోలు సచివాల యంలో మంగళవారం జరిగిన గ్రామసభకు పం చాయతీ వార్డు సభ్యులు డుమ్మా కొట్టారు. ఈ సంద ర్భంగా ఈఓపీఆర్డీ నారాయణ మాట్లాడుతూ ఇక్కడి సాధారణ సమావేశానికి సభ్యులు సహకరించడం లేద ని, దీంతో సర్పంచ్ మాల్యాద్రి జిల్లా అధికారులకు దృ ష్టికి తీసుకెళ్లారన్నారు. వారు తనను పంచాయతీకి వెళ్లి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు వివరిం చారు. ఈ క్రమంతో తనతో పాటు ఏఓ శేషసాయి, సర్పంచ్ మాల్యాద్రి, ఎంపీటీసీ లెక్కల వెంకటరమ ణయ్య, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్‌ల ఆధ్వ ర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా, అయినా వార్డు సభ్యులు గైర్హాజరైనట్లు తెలియజేశారు. దీంతో మరోసారి సమావేశం వాయిదా పడిందన్నారు. గైర్హా జరైన వార్డు సభ్యుల జాబితాను జిల్లా అధికారుల దృ ష్టికి తీసుకెళ్తామని ఈఓపీఆర్డీ తెలిపారు.

ఘనంగా అభినవ్‌రెడ్డి జన్మదినం



వింజమూరు : కేక్ కట్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు



అభినవ్‌రెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఉదయగిరి : వైఎస్సార్‌సీపీ ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు మేక పాటి అభినవ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఉదయగిరి, వింజమూరు మండల కేంద్రాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు వింజమూరు బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సం బరాలు జరుపుకున్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లాల కొండా రెడ్డి, పార్టీ నేతలు చిన్నికృష్ణారెడ్డి, రేవునూరు శ్రీనివాసులురెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, హజరత్‌రెడ్డి, వినోద్, అంకిరెడ్డి, సాంబ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

- ఉదయగిరిలో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాలినేని శ్రీనివాసులు, అక్కి భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభినవ్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు

సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డిని సీతారామ పురం మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బెంగళూరులోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలు అందించి, సత్కరించారు. వైఎ స్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, మండల ఉపాధ్య క్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, బాలినేని మాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా..

కలిగిరి : కలిగిరిలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో వైఎస్సార్‌సీపీ యువనేత అభినవ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి ఆధ్వ ర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక నాయకులు అక్కెం హజరత్‌రెడ్డి, మూలి రాధాకృష్ణారెడ్డి, సుద్దల మోహన్, బందారు మనో హర్, ఖాజామొయినుద్దీన్, ప్రసన్నకుమార్, పవన్ కుమార్ పాల్గొన్నారు.



కలిగిరిలో కేక్ కటింగ్

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

సీతారామపురం : మండలంలోని నారాయణ ప్పపేట గ్రామ సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద మంగళవారం సాయంత్రం ఓ టిప్పర్ ఢీకొని నాగరాజు(38) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రామాయ పల్లికి చెందిన నాగరాజు జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం వచ్చారు. ఈ నేపథ్యంలో టిప్పర్‌ను వెనక్కు తీస్తున్న క్రమంలో నాగరా జును ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలపాలైన అతన్ని పోరుమామిళ్ల ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందారు.

పీహెచ్‌సీ సిబ్బందికి అవార్డులు



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఎన్‌ఎం సుహాసిని



సోమశిల : వైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డికి సన్మానం

సీతారామపురం : మండలంలోని క్షయ బాధితు లకు ఉత్తమ సేవలందించినందుకు ఎంపీహెచ్ ఈఓ మజీద్, సీతారామపురం బిట్–2 ఏఎన్‌ఎం సుహాసిని, ఎంఎల్‌హెచ్‌పీ వెంకటేశ్వర్లుకు జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ ఖాదర్‌వలీ అవా ర్డులతో పాటు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారిని పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్వప్నారెడ్డి, సిబ్బంది మంగళవారం అభినంద నలు తెలిపారు.

- సోమశిల : క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అనంతసాగరం పీహెచ్‌సీ వైద్యా ధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఉత్తమ సేవా పుర స్కారం అందుకున్న సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో మండల వైద్యారోగ్యశాఖ అధికారులు శ్రీకాంత్‌రె డ్డికి అభినందనలు తెలిపి సత్కరించారు. డాక్టర్ శ్రావణి పాల్గొన్నారు.